ప్రజాశక్తి

బుధవారం 3 జనవరి 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

(వార్తలు లోపలి పేజీల్లో)



విజయవాడలో కోలాటం వేస్తూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ప్రభుత్వ బెదిరింపులకు భయపడేదిలేదు : అంగన్వాడీలు

మల్లాది అవుట్

- వెలంపల్లికి 'సెంట్రల్' • బందరుకు పేర్ని కిట్టు
- విజయవాడ పశ్చిమం ఆసిఫ్‌కు
- వైసిపి రెండో జాబితాలో రెండు కొత్త ముఖాలు
- ఉమ్మడి కృష్ణాజిల్లాలో ముగ్గురు ఇన్చార్జుల నియామకం



ఆసిఫ్



పేర్ని కిట్టు





వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, విజయవాడ, వన్‌టౌన్

సార్వత్రిక ఎన్నికలకు వైకాపా సిద్ధమవుతోంది. దీనిలో భాగంగానే పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ అధిష్టానం నియోజకవర్గాల ఇన్చార్జులను ప్రకటిస్తోంది. దీనిలో భాగంగా మంగళవారం ఇన్చార్జుల రెండో జాబితాను విడుదల చేసింది. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్చార్జులను ప్రకటించింది. కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం ఇన్చార్జిగా మాజీ మంత్రి, సిట్టింగ్ ఎంఎల్‌ఎ పేర్ని వెంకట్రామయ్య(నాని) తనయుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)ను నియమించింది. అలాగే విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఇన్చార్జిగా వెలంపల్లి శ్రీనివాసరావును నియమించింది. సిట్టింగ్ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణును తప్పించి ప్రస్తుతం విజయవాడ పశ్చిమ శాసనసభ్యులుగా ఉన్న మాజీ మంత్రి, వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు వెలంపల్లిని నియమించింది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జిగా షేక్ ఆసిఫ్‌ను ప్రకటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వైసిపి అధిష్టానం ప్రకటించిన ఇన్చార్జులే ఆయా నియోజకర్గాల నుంచి ఎంఎల్‌ఎ అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలిచే అవకాశం ఉంది.

మచిలీపట్నం నగరపాలక సంస్థ, జిల్లా పరిషత్, ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు పూర్తయిన అనంతరం మచిలీపట్నం నియోజకవర్గంలో జరుగుతున్న అధికారిక కార్యక్రమాల్లో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పేర్ని నాని తనయుడు పేర్ని కిట్టు ఎక్కువగా పాల్గొంటున్నారు. 2023 మేలో జరిగిన బందరు పోర్టు నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో వైసిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలోనే తాను రాజకీయాల నుంచి రిటైరైవుతున్నట్లు ఎంఎల్‌ఎ పేర్ని నాని ప్రకటించారు. అప్పటి నుంచి ఆయన తన తనయుడు పేర్ని కిట్టును మచిలీపట్నం వైసిపి అభ్యర్థిగా పోటీ చేయించేందుకు పావులు కదిపారు. అధిష్టానం వద్ద పట్టుబట్టి కిట్టును పార్టీ మచిలీపట్నం ఇన్చార్జిగా ప్రకటింప చేయడంలో సఫలమయ్యారు. పేర్ని నాని తండ్రి పేర్ని కృష్ణమూర్తి, ఆయన తనయుడు పేర్ని నానిలకు మచిలీపట్నం నియోజకవర్గంపై గట్టి పట్టుంది. తాజాగా పేర్ని కిట్టును ఇన్చార్జిగా ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

అలాగే ఎన్‌టిర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోకవర్గం నుంచి రెండుసార్లు గెలుపొందిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ స్థానాన్ని వైసిపి అధిష్టానం మార్పుచేసింది. సెంట్రల్ నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించింది. వెలంపల్లి పిఆర్‌పి తరపున ఒకసారి, వైసిపి నుండి ఒకసారి ఎంఎల్‌ఎగా గెలుపొందారు. వైశ్య సామాజకర్గానికి చెందిన ఆయన 2019 ఎన్నికల్లో వైసిపి తరపున గెలుపొంది

(మిగతా 6లో)



నేటి నుండి భవానీ దీక్షల విరమణ

- 7 వరకు గిరిప్రదక్షిణలు • 5 లక్షల మంది వచ్చే అవకాశం
- అందుబాటులో 17 లక్షల లడ్డూలు • స్నానాలకు 800 షవర్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ కనకదుర్గమ్మ భవానీ దీక్షా విరమణలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 7వ తేదీ వరకు ఐదు రోజులపాటు జరిగే దీక్షా విరమణకు రాష్ట్రం నుండేగాక తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండే కూడా లక్షలాది మంది తరలివచ్చే అవకాశం ఉంది. అందుకు తగినట్లుగా దుర్గగుడి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. మండల, అర్ధ మండల దీక్ష చేపట్టిన భవానీలు దీక్ష విరమణ కోసం నగరానికి చేరుకుంటారు. ప్రతిరోజూ 50 వేల నుండి లక్ష మంది వరకు దుర్గమ్మను దర్శించుకునే అవకాశం ఉందని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఉచిత దర్శనానికి రెండు క్యూ లైన్లతోపాటు రూ.100, రూ.300 దర్శనం టిక్కెట్లను ఏర్పాటు చేశారు. వివిసి కార్యాలయం, టోల్ గేట్, ఓమ్ టర్నింగ్ వద్ద కరెంటు బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. పున్నమి ఘాట్, వివిసి ఆఫీసు వద్ద నుండి వృద్ధులకు, వికలాంగులకు బస్సులు ఏర్పాటు చేశారు. ఇరుముడి బంధములు సమర్పించేందుకు 110 స్టాండ్‌లు ఏర్పాటు చేశారు. 150 మంది సెక్యూరిటీ సిబ్బంది వారికి అదనంగా 300 మంది మొత్తం 450 మంది సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నారు. అన్నప్రసాదం కొండ దిగువున గోశాల పక్కన ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేశారు.

వినాయకుని గుడి వద్ద నుండి మూడు క్యూలైన్లు ఏర్పాటు

వన్‌టౌన్ కెనాల్ రోడ్డులోని వినాయకుని గుడి వద్ద నుండి మూడు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆ క్యూలైన్ల ద్వారా భవానీలు, యాత్రికులు ఘాట్ రోడ్డు మీదుగా దుర్గమ్మ దేవాలయానికి చేరుకుంటారు. దసరా ఉత్సవాలలో ఏ రకంగా అయితే క్యూలైన్లు తీర్చిదిద్దారో అదే తరహాలో ఏర్పాట్లు చేశారు.

నాలుగు హోమగుండాలు సిద్ధం

మాలాధారణ చేసిన ల

(మిగతా 6లో)



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పురుషోత్తం

మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి

కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ దష్టికి తీసికెళ్లి పరిష్కరిస్తామని, జీవనోపాధి మెరుగుపర్చడానికి కషి చేస్తామని కేంద్ర మత్స్యకార, పశు సంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా హామీ ఇచ్చారు. సాగర్ పరిక్రమ - ప్రోగ్రాం ఫేజ్ - 10 లో భాగంగా కష్ణా జిల్లా మచిలీపట్నం గిలకలదిండి ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న హార్బర్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం మత్స్యకారులతో కేంద్ర మంత్రి ముఖాముఖి నిర్వహించారు. అనంతరం కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా మాట్లాడుతూ మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి గల అవకాశాలను అంచనా వేసేందుకు తమిళనాడు, గోవా, మహారాష్ట్రలో పర్యటించి 2024 జనవరి 1 వ తేదీ ,నుండి 6వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ఎంఎంఎస్‌వై స్కీమ్‌లపై ప్రచారంతో పాటు రైతుల మాదిరిగానే మత్స్యకారులకు కూడా కిసాన్

(మిగతా 6లో)



'భూ హక్కు చట్టం రద్దుచేయాలి'

ప్రజాశక్తి - తిరువూరు : ఏపీ భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరువూరు న్యాయవాదులు విధులు బహిష్కరించి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బయట నిరసన తెలిపారు. మంగళవారం నుండి శుక్ర వారం వరకు విధులకు హాజరు కాకుండా కోర్టు ఎదుట నిరసన తెలుపుతామని బార్ అసోసియేసన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్ధనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మేకల నాగేంద్ర ప్రసాద్, మా కరాజు రాం మోహనరాజు, నాళ్లా సత్యనారాయణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ



ప్రజాశక్తి - గంపలగూడెం: కనుమూరి గ్రామానికి చెందిన చెరుకు వెంకటరామిరెడ్డి, సీతారాముల జ్ఞాపకార్థం 50 మంది వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు అందజేసినట్లు ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం నాయకులు, చెరుకు వీరారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 14 ఏళ్లుగా ఈ విధానాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తన తల్లిదండ్రులు ఈ ప్రాంతానికి స్వపరిచితులైనందున వారి జ్ఞాపకంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాఘవరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు సిహెచ్ భాస్కర్ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అత్తనూరి శివారెడ్డి, కొమ్ము వెంకటేశ్వర్లు తదితరులు అందజేసిన వారిలో ఉన్నారు.

గని ఆత్కూరులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల మండలం గని ఆత్కూరు గ్రామంలో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందుతున్న ఆర్థిక లబ్ధి వివరాలను వివరిస్తూ.. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మహిళలకు పెద్దపీట వేస్తూ.. నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక లబ్ధిని జమ చేస్తూ.. వారి జీవితాల్లో వెలుగులు నింపే విధంగా వైయస్ జగన్ పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పాటిబండ్ల హరి జగన్నాథరావు, నాయకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ముత్తయ్య మృతి



ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం కంభంపాడు మాజీ సర్పంచ్ చిట్టి పోతుల ముత్తయ్య (72) సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన 2006లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది 2013 వరకు సర్పంచ్‌గా సేవలందించారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలున్నారు. భార్య మూడు సంవత్సరాల క్రితం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని మంగళవారం సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు సిపిఎం కంభంపాడు శాఖ కార్యదర్శి రావుల రామకృష్ణ నాయకులు చిన్న దుర్గారావు సీనియర్ నాయకులు రావుల వెంకయ్యతో పాటు వైసిపి నాయకులు కాలసాని చెన్నారావు ఎంపిటిసి సభ్యులు కోట పుల్లారావు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

గ్లూకోవిటా నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎనర్జీ సప్లిమెంట్ విభాగంలో అగ్రగామిగా ఉన్న గ్లూకోవిటా బోల్ట్స్ సరికొత్త ఉత్పత్తులను నగర మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ మార్కెటింగ్ ప్రతినిధి కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో నూతన ఉత్పత్తులను ఆయన ఆవిష్కరించారు. ముఖ్యంగా చిన్న పిల్లలు ఇష్టపడే గ్లూకోవిటా మోటు పత్తు చాకెట్లు, వినోద వస్తువులు ఉన్నాయని తెలిపారు. ఇటీవల కాలంలో ఎక్కువ మందిని అమితంగా గ్లూకోవిటా ఉత్పత్తులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. ఎప్పకటిపుడు సరికొత్త ఉత్పత్తులను అందించడంలో తమ సంస్థ అగ్రస్థానాన ఉందని తెలిపారు.

పలు రూపాల్లో అంగన్వాడీల నిరసన



విజయవాడలో మాట్లాడుతున్న బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్‌వాడీల సమ్మెకు అన్ని తరగతుల ప్రజల నుంచి మద్దతు పెరుగుతుంది. మంగళవారం నాటికి 22వ రోజుకు చేరింది. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ మంజూరు చేయాలని అంగన్‌వాడీలు చేసిన నినాదాలు మారుమోగాయి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, బాబూరావు మాట్లాడుతూ... అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యమం ఉధృత రూపం దాల్చి, జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు విధించాలన్నా అంగన్‌వాడీలు ఎదురించిపోరాడతారని అన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్ఫర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులు కాలరాసే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలపై నిర్బంధం ప్రయోగిస్తుందని మండిపడ్డారు. బుధవారం కలెక్టరేట్ ముట్టడికి రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లాలోని అంగన్‌వాడీలు కూడా పిలుపునిస్తే ఈ ప్రభుత్వం చేయవద్దని చెప్పడం అత్యంత దారుణమన్నారు. టిడిపి అధ్యక్షులు కె.అచ్చెన్నాయుడు మాట్లాడుతూ...అంగన్‌వాడీలు చేస్తున్న న్యాయమైన సమ్మెకు టిడిపి రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతునిస్తుందని అన్నారు. బెఫి రాష్ట్ర కార్యదర్శి అజయ్‌కుమార్ మాట్లాడుతూ...అంగన్‌వాడీల సమ్మెకు బెఫి సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు. ఎల్ఐసి నాయకులు కళాధర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజల, అధ్యక్షులు టి జగలక్ష్మీ, నాయకులు జయనీరత్నకుమారి, యల్లారాణి తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయావరణలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ మాట్లాడుతూ 22 రోజులుగా అంగన్వాడీల సమ్మె చేస్తున్న ఈ ప్రభుత్వం ఏమి పట్టనట్లుగా మొద్దు నిద్ర పోతుందని విమర్శించారు. అంగన్వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జి.కొండూరు మండల కార్యదర్శి కె.బాలకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పుష్ప కుమారి, శారద మైలవరం, రెడ్డిగూడెం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లోని అంగన్వాడీలు అంగన్వాడీ హెల్పర్లు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ఆట, పాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు కోలాటం వేసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగవాడీల సమస్యలు పరిష్కరించడంలో తీవ్రంగా జాప్యం చేస్తున్నాయని అన్నారు. వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అములు చేయాలని, ఇతర సమస్యలపై అనేక మార్లు ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తులు చేశామన్నారు. మార్చి 23న శాసనమండలిలో ఐసిడిఎస్ మంత్రి అంగన్వాడీ యూనియన్లతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామీ ఇంత వరకు నెరవేరలేదని గుర్తు చేశారు. అక్టోబర్ 3న అధికారులతో జరిగిన చర్చల్లో అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కాలేదని ఈ నేపథ్యంలోనే నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాము, సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్‌మియా, ఎస్.రామనాథం, రాంప్రసాద్, అంగన్వాడీ యూనియన్ నాయకులు మధుకుమారి, అంజమ్మ విశాలాక్షి, సువర్చల, రత్నకుమారి, లక్ష్మీ,మేరి, లీల జానమ్మ, ఉమారాణి ఖాజాబి, హసీనా, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామలో 22వ రోజు సమ్మెలో సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడారు. అంగనవాడీ కార్మికుల సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సరళ, సుజాత, వెంకట్రావమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమ్మె చేపట్టి 22 రోజులు పూర్తచే సుకున్న సందర్భంగా మంగళవారం అంగన్వాడీలు మోకాళ్ళపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు పద్మ, నాగమణి శ్రీలక్ష్మి ,వరలక్ష్మి, కస్తూరి, నిర్మల, లక్ష్మి, అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో ఆటాపాట



మైలవరం



నందిగామ



తిరువూరు

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



ఇబ్రహీంపట్నంలో



జగ్గయ్యపేటలో



నందిగామ

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్మికుల సమ్మె 8వ రోజుకు చేరింది. కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేలివ్వాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు చేశారు. సమ్మెకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు సంపూర్ణ మద్దతునిచ్చి మాట్లాడారు. మునిసిపల్ కార్మికుల న్యాయమైన కోర్కెల పరిష్కారం పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి చర్చల ద్వారా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే కార్మికుల సమస్యలను పట్టించుకునే తీరిక సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి లేకపోవడం సోచనీయమన్నారు. ఐదేళ్ల క్రితం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మళ్లీ అధికారంలోకి వస్తామని కొత్త హామీలివ్వడం హాస్యాస్పదమన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ...సమ్మె తీవ్రతరం కాకముందే ప్రభుత్వం చొరవ చూపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఒక వైపున చర్చలంటూనే మరొక వైపున సమ్మెను విచ్ఛిన్నం చేసే చర్యలకు ఈ ప్రభుత్వం పూనుకుంటుందని అన్నారు. బెఫి రాష్ట్ర కార్యదర్శి ఆర్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో శానిటేషన్ పూర్తిగా వైఫల్యం చెంది, నగరాలు, పట్టణల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సిహెచ్.కళాధర్ సమ్మెకు మద్దతునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎంవి.సుధాకర్, బెఫి నాయకులు సిహెచ్.శ్రీరాములు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.తిరుపతమ్మ, మార్తమ్మ, గార్లపాటి లక్ష్మీ, జయపాల్, మహేష్, డి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లిలో మున్సిపల్ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ మద్దతిచ్చారు. కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు బి.అప్పారావు, కార్యదర్శి టి.సూరిబాబు, నాయకులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె కొనసాగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ కమల సిఐటి నాయకులు సఘీభావం తెలిపారు. టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ సంఘీభావం తెలిపారు. **నందిగామ :** నందిగామలో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె కొనసాగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వర్కర్ నాయకులు సైదా ,రాజరత్నం, ప్రసాదు పాల్గొన్నారు.



విజయవాడలో



తిరువూరు

తిరువూరు : ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు తిరువూరుపట్నంలో ర్యాలీ నిర్వహించి చీరాల సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. అంతకు ముందు నగర పంచాయతీ కార్యాలయం ముందు కార్మికుల దీక్షా శిబిరాన్ని జనసేన పార్టీ నాయకులు ఉయ్యూరు జయప్రకాష్ లింగినేని సుధాకర్, పసుపులేటి రవీంద్ర తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరావు యూనియన్ నాయకులు మోదుగు సురేష్, మారిపోగు నాగరాజు, చేపల మడుగు నాగరాజు, రవి, మాచర్ల, సుందరరావు, నారాయణ నరసరావు తదితరులు పాల్గొన్నారు.

బూడిదతో తిప్పలు


గుట్టలుగా నిల్వ చేసిన బూడిద

కొండల్లా నిల్వలు

ప్రజాశక్తి-మైలవరం: రహదారి వెంట గుట్టలుగా ఏర్పాటు చేసిన బూడిదతో (యాస్) స్థానికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. మండలంలోని వెల్వడం గ్రామం నుండి గణపవరం వరకు ప్రధాన రహదారి పక్కనే కొంతమంది ఇటుక బట్టీల నిర్వాహకులు ఇటుకలు తయారు చేస్తున్నారు. ఇందుకోసం బట్టీల వద్ద మంచు కొండల్ల బూడిదను నిల్వ చేస్తున్నారు. ఈ ప్రధాన రహదారి గుండా ప్రతిరోజు వందలాది వాహనాలు, స్థానికులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఏ కొద్దిపాటి గాలి వీచిన బూడిద రేగి వాహన చోదకులు, స్థానికులు కళ్ళల్లో బూడిద పడుతుంది. ఒక్కొక్కసారి రహదారి కనిపించకుండా దుమ్ము లేవడంతో వాహన చోదకులకు


బూడిదతో గణపవరం ప్రధాన రహదారి

దారి కనిపించక పోవటంతో పలు వాహనాలు ఢీకొనడంతో పలువురికి గాయాలైన సంఘటనలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న వాహనాలతో ఒకవైపు ప్రజలు అవస్థలు పడుతుంటే మరోవైపు టిప్పర్లతో తరలిస్తున్న బూడిద రహదారులపై పడి రహదారులను ముంచెత్తుతుంది. ఇబ్రహీంపట్నం ఎన్‌టిటిపిఎస్‌లో బొగ్గు వాడకంతో వస్తున్న బూడిదను రహదారుల పనులతో పాటు ఇటుకల తయారీకి భారీగా వినియోగిస్తున్నారు. ఒకప్పుడు ఉచితంగా లభించే బూడిద నేడు వేలల్లో ఉండటంతో కొంతమంది అక్రమార్కులు పెద్ద ఎత్తున బూడిదను నిల్వ చేస్తున్నారు. ఇటుక బట్టీల నిర్వాహకులు ఇటుక తయారీకి చెరువు మట్టితో పాటు బూడిదను కలుపుతున్నారు. 100 ట్రాక్టర్ల మట్టి వాడితే 150 ట్రాక్టర్లు బూడిదను వాడుతున్నట్లు నిర్వాహకులు అంటున్నారు. కొండపల్లి నుండి టిప్పర్ల ద్వారా బూడిదను తెచ్చుకొని నిలువలు చేస్తున్నారు. బూడిద తరలింపు సమయంలో రహదారులపై కారుతుంటే దుమ్మురేగి ప్రజల కళ్లల్లోకి చేరడంతో అనారోగ్యం పాలవుతున్నామని గణపవరం గ్రామానికి చెందిన గ్రామస్తులు వాపోతున్నారు.

మైలవరం నియోజకవర్గంలోని మైలవరం, జి కొండూరు, ఇబ్రహీంపట్నం, రెడ్డిగూడెం మండలాల్లో సుమారు 50 కి పైగా గ్రామాల్లో ఇటుక బట్టీల కేంద్రాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో చాలావరకు ప్రధాన రహదారుల ప్రక్కనే బట్టీలు ఏర్పాటు చేసుకొని బూడిదను అక్కడే నిల్వ చేస్తున్నారు. బాగా గాలివీస్తున్న సమయంలో గుట్టల నుంచి బూడిదరేగి రోడ్లపై పడటంతో సమీప గ్రామాల్లోని నివాస గహాల్లో చేరడంతో చిన్నారులు, వద్ధులు అనారోగ్యం పాలవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. రూ కోట్లలో వ్యాపారం చేసే ఇటుకల వ్యాపారులు కనీస భద్రతాచార్యలు చేపట్టకపోవడం శోషనీయం. ఇకనైనా అధికారులు, ఇక ప్రజాప్రతినిధులు స్పందించి బట్టీల నిర్వాహకులు బూడిద రేగకుండా తగు చర్యలు తీసుకునేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

115 మందికి పింఛన్లు మంజూరు

ప్రజాశక్తి-మొవ్వ: ఈ నెల నాల్గో తేదీ నుంచి మొవ్వ మండలంలో 8,874 మందికి పింఛన్లు పంపిణీ చేయించనున్నట్లు మంగళవారం ఎండిఓ జి.సుధాప్రవీణ్ వివరించారు. వీటిలో 115 కొత్త పెన్షన్లు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు.

బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ

పెదప్రోలు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద న్యూ ఇయర్ వేడుకలు జరుపుకుంటుండగా అదే గ్రామం అధికారపార్టీకి చెందిన గ్రామ వాలంటీర్ కొక్కిలిగడ్డ సుధాకర్, కొల్లూరి గోపి అనే వ్యక్తులు వేడుకలు జరుపుకుంటున్న వారిపై దాడికి పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా బోడగుంట గ్రామం నుంచి మరికొంత మందిని తీసుకువచ్చి గ్రామస్తులపై దాడికి పాల్పడ్డారు. మహిళలని కూడా దారుణంగా కొట్టి, నోటికి వచ్చిన అసభ్య పదజాలంతో తిడుతూ వేడుకలకు తెచ్చుకున్న ఆహార పదార్థాలను ఛిద్రం చేశారు. ఈ ఘటనలో ఇరువురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. మరి కొందరికి దెబ్బలు తగిలాయి. బాధితులు అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు అని తెలిసి మంగళవారం ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జనసేన పార్టీ రాష్ట్ర బి.సి నాయకులు చిలకలపూడి పాపారావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవ గోవర్ధన్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాచవరపు ఆదినారాయణ, మేడికొండ విజయ్, తండు గంగాధర్, జనసేన పార్టీ నాయకులు గుడివాడ శేషుబాబు, జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సముద్రాల అంబేద్కర్ హాస్పిటల్ వద్దకు చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు.



రాష్ట్రస్థాయిలో జడ్‌పి విద్యార్థినులకు పతకాలు



ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 23, 24, 25 తేదీలలో గుంటూరు జిల్లా తెనాలి లో జరిగిన అంతర జిల్లా హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ లో గన్నవరం జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ విద్యార్థినులు ఎన్.వి. భార్గవి, వి. కైరున్నీసా (10 వ తరగతి) లు పాల్గొని బంగారు పతకాలు సాధించి మొదటి స్థానంలో నిలిచినట్లు జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ ప్రధానోపాధ్యాయిని డి. ఝాన్సీ రాణీ తెలిపారు. అలాగే ఈ 2023 డిశంబర్ 27, 28 తేదీల్లో అన్నమయ్య జిల్లా రైల్వే కొడూరు లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14, 17, 19 విభాగాలల్లో రాష్ట్ర స్థాయి లో టంగ్ టా మార్షల్ ఆర్ట్స్ లో తమ పాఠశాల విద్యార్థినులు మానికొండ సాయి సత్య చిన్మాయ్ (8వ తరగతి) అండర్ 17 విభాగంలో, దొంతు మాధ్విత (7వ తరగతి) అండర్ - 14 విభాగంలో రాష్ట్ర స్థాయిలోనే తమ ప్రతిభ ప్రదర్శించి బంగారు పతకాలు సాధించి మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. మంగళవారం స్కూలులో జరిగిన బాలికల అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వీరు ఈ నెల 10వ తేది నుంచి 16 వ తేది వరకు దేశ రాజధాని న్యూ ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి.డి. గీతా, నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త డి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

118 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-చల్లపల్లి: జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ మద్యం విక్రయాలు అరికడుతున్నట్లు చల్లపల్లి సీఐ సీహెచ్ నాగప్రసాద్ తెలిపారు. మంగళవారం చల్లపల్లి పోలీస్ స్టేషనులో సీఐ మాట్లాడుతూ చల్లపల్లి ఎస్ఐ సీహెచ్ చినబాబుకు అందిన పక్కా సమాచారం ఆధారంగా తమ చల్లపల్లి మండలం మాజేరులో తనిఖీలు చేసినట్లు తెలిపారు. మచిలీపట్టణం మండలం అరిసేపల్లి శివారు హుసేన్ పాలెం గ్రామానికి చెందిన యార్లగడ్డ సురేష్ అనే వ్యక్తి చల్లపల్లి మండలం మాజేరు గ్రామానికి చెందిన జన్నావుల వెంకట సుబ్బారావు మద్యం సీసాలను కారులో సరఫరా చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వీరిద్దరూ ఒక్కో సీసాపై రూ.50అదనపు ధరకు విక్రయిస్తూ చెరో సగం లాభం పంచుకుంటున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.15,340 విలువ కలిగిన 118 సీసాలు స్వాధీనం చేసుకుని ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మద్యం సరఫరాకు వినియోగిస్తున్న కారు సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులను రిమాండ్ నిమిత్తం మొవ్వ కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు.

అవార్డు గ్రహీతలకు సత్కారం

ప్రజాశక్తి-గన్నవరం

సాధించిన ప్రతిభకు గుర్తింపు లభించినప్పుడే అభివద్ధి అడుగులు పడతాయని అంతర్జాతీయ వాకర్స్ రీజనల్ చైర్మన్ గంగాధర్ అన్నారు. 2022, 2023 సంవత్సరాలకు గన్నవరం గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్‌కు రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం జరిగిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా గంగాధర్ విచ్చేసి మాట్లాడారు. గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ క్రమశిక్షణ, అకుంటిత దీక్ష తో ప్రజలకు చేరువై తమ అభివద్ధి కార్యక్రమాలను విస్తరింపజేయడం ప్రశంసనీయం అన్నారు. డాక్టర్ చిప్పాడ చంద్ర శేఖరరావుకు వచ్చిన అవార్డును గంగాధర్ అందజేశారు. అలాగే అసోసియేషన్‌కి వచ్చిన అవార్డు అసోసియేషన్ కార్యదర్శి విక్టర్‌బాబుకు అందజేశారు. వాకర్స్ సభ్యులుగా ఉన్న సురేంద్ర పిహెచ్‌డి సాధించినందుకు


సురేంద్రను సన్మానిస్తున్న వాకర్లు

గంగాధర్ దుశాలువా, మెమెంటోతో సత్కరించారు. అలాగే క్రీడా రంగం లో ఉత్తమ క్రీడాకారులను జాతికి అందిస్తున్న వ్యాయమ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, ఫౌండర్ వాకర్స్ ప్రెసిడెంట్ సుబ్బారావు, నిడమర్తి నాగేశ్వరరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని గద్దె దింపితేనే దేశానికి భవిష్యత్తు

సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజాశక్తి-చల్లపల్లి: మతోన్మాద బిజెపిని గద్దె దింపితేనే దేశానికి భవిష్యత్తు ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. సోమవారం స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవనంలో చల్లపల్లి మండల విస్తత సమావేశం మహమ్మద్ కరీముల్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఇటీవల పార్లమెంటు భవనంలో జరిగిన దాడిపై ప్రశ్నించిన పార్లమెంట్ సభ్యులను బయటకు పంపించిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. దేశంలో గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వ పాలనలో నిరుద్యోగం పెరిగిందని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానంటాయని అన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టి గెలవాలని చూస్తున్నారన్నారు. పోరాటాలకు పురిటిగడ్డ అయిన దివిసీమలో కమ్యూనిస్టు వారసులుగా సిపిఎం బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సీనియర్ నాయకులు వాకా రామచంద్రారావు పాల్గొన్నారు.

ప్రభుత్వం మొండివైఖరి వీడాలి : ఎఐటియుసి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేసిన వారి పట్ల ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. గత 22 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు,14 రోజులుగా సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ మంగళవారం సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కృష్ణాజిల్లా కన్వీనర్ టి.తాతయ్య, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్, పట్టణ కార్యదర్శి ఓ.ఎల్ రావు, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-అవనిగడ్డ: పులిగడ్డ జాతీయ రహదారిపై డిఎస్‌పి మురళీధర్ ఆధ్వర్యంలో మంగళవారం విస్తత తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి జాషువా ఆదేశాల మేరకు అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ వద్ద అవనిగడ్డ సీఐ ఎల్ రమేష్ పర్యవేక్షణలో వాహనాలు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి.రమేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



పశువులకు టీకాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు: పశువులలో గాలికుంటు వ్యాధి నివారణకు ఉచిత సామూహిక నివారణ కార్యక్రమం ఈ నెల 30 వరకు నిర్వహిస్తున్నట్లు ఉయ్యూరు ప్రాంతీయ పశువైద్యశాల సంచాలకులు ఎం రామశేఖర్ తెలిపారు. స్థానిక పశువైద్యశాలలో మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రతిపశువుకి పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశుపోషకులు ఇంటివద్దనే ప్ర తి పశువుకు వేస్తారన్నారు. ఉయ్యూరు, తోట్లవల్లూరు మండలాల పశుపోషకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని పశువులు ఈవ్యాధి బారిన పడకుండా జాగ్రత్త ప డాలని సూచించారు. శ్రీజగదంబ సమేతే సోమేశ్వరస్వామి ఆలయం గోశాలలో గోవులకు చైర్మన్ కుటుంబరాజు టీకాల కార్యక్రమం ప్రారంభించారు.

టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: పబ్లిక్ పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ప్రణాళిక బద్ధంగా సిద్ధమై రాసి విజయం సాధించవచ్చని ఐఎయస్ అకాడమి డైరెక్టర్ ప్రముఖ విద్యవేత్త దిట్టకవి వేంకటేశ్వరరావు అన్నారు. మానవత స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో మచిలీపట్నం లేడీయంప్తుల్ ప్రభుత్వ బాలికలు హైస్కూల్, కాలేజి ఇంటర్ బాలికలకు మంగళవారం దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి పరీక్ష సమయంలో సమయ పాలన పాటించాలని ,వేకువ జామునే నిద్ర లేవాలి అని ,మితమైన పౌష్టిక ఆహారం తీసుకొని, జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలి అని అన్నారు. గురువు ని నమ్ముకున్న విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు వెళ్లారు అని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఐనంపుడి ఆనంద్ కుమార్, మానవతా సంస్థ అధ్యక్షుడు సాయి ప్రసాద్, మానవతా సంస్థ జిల్లా డైరెక్టర్ ముదిగొండ శాస్త్రి, సంస్థ పూర్వ అధ్యక్షులు ఉల్లి రంగారావు పాల్గొన్నారు.

కొండ ప్రాంతంలో ఐరన్ కంచె ఏర్పాటు


శంకుస్థాపనలో వెలంపల్లి, తదితరులు


ప్రజాశక్తి - భవానీపురం : సొరంగ మార్గంలో కొండపై నుంచి బండరాళ్లు జారిపడకుండా ఐరన్ కంచెను ఏర్పాటు చేస్తున్నట్లు పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. మంగళవారం పశ్చిమ నియోజకవర్గంలో గల 44, 45వ డివిజన్లకు సంబంధించి సితార సెంటర్ సొరంగంలో ఐరన్ కంచె ఏర్పాటు పనులకు వెలంపల్లి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, వైసిపి నాయకులు మైలవరపు కష్ణ, మైలవరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న కార్పొరేటర్ రాజేష్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గంలోని 51వ డివిజన్‌లోని 165వ సచివా లయం పరిధిలో పోతిన ఆదెయ్య వీధిలో కట్టా విజయలక్ష్మి నివాసం ఉంటోంది. అయితే అమె తన కుమార్తెను విజయవాడ తీసుకొచ్చే నిమిత్తం హైదరాబాద్ వెళ్లగా అక్కడ డిసెంబర్ 30న శంషాబాద్ ఏరియాలో యాక్సిడెంట్‌కు గురై చనిపోయింది. దీంతో వారి కుటుంబ సభ్యులను స్టాండింగ్ కమిటీ మెంబర్, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ మంగళవారం పరామర్శించారు. అనంతరం ప్రభుత్వం నుంచి వారికి మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలను అందించారు. వారికి బీమా సొమ్ము రూ.5 లక్షలను వీలైనంత త్వరగా వచ్చేలా చూస్తానని రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీలు, స్థానిక వైఎస్‌ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో ధర్నా


ధర్నా చేస్తున్న స్థానికులు

ప్రజాశక్తి - ఎ.కొండూరు : పది రోజులుగా నీటి సరఫరా లేకపోవడంతో చీమలపాడు పెద్ద తండాలో మహిళలు, స్థానికులతో ఖాళీ బిందెలతో ధర్నా చేశారు. ఎ.కొండూరు మండలంలోని కిడ్నీ ప్రభావిత ప్రాంతాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న కృష్ణా జలాలు పది రోజులుగా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో తాగునీటి సరఫరాకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్యాంకర్ వద్ద సిపిఎం నాయకులతో కలిసి మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి.ఆనందరావు, ఎ.అమ్మిరెడ్డి మాట్లాడుతూ కిడ్నీ ప్రభావిత ప్రాంతాలకు కృష్ణాజలాల సరఫరా ప్రారంభమయ్యాక ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు కాళ్ళు నొప్పులు ఒళ్ళు నొప్పులు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తగ్గుముఖం పట్టిందని అన్నారు. కిడ్నీ రోగులకు క్రియాటిన్ పర్సంటేజ్ కూడా తగ్గుతుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఎ.కొండూరు మండలంలోని వివిధ గ్రామాలకు కృష్ణా జలాల సరఫరా నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే నిలిచిపోయిన కృష్ణా జలాలను సరఫరా చేయాలని సిపిఎం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు అలసత్వం వహిస్తే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.దుర్గా, జె.లలిత, బి.సక్రి, బి.జమలమ్మ పాల్గొన్నారు.

ఆటో వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవం



ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న శ్రీరామమూర్తి ఆటో వర్కర్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గోనెల మురళి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సెక్రటరీగా గాబ్రెల్ ఉపాధ్యక్షులుగా షాకీర్ జాయింట్ సెక్రెటరీ కోశాధికారిగా సుబ్బారావు ఎన్నికయ్యారు. విస్సన్నపేట టౌన్ ప్రెసిడెంట్‌గా స్నానం రామకృష్ణని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతి ఒక్కరికి లైసెన్సులు ఉండేలా తన వంతు కషి చేస్తానని ఆయన అన్నారు. సిఐటియు నాయకులు నాగరాజు అభినందనలు తెలిపారు.

3న డప్పుల పండగ, పోటీలు


డప్పులు పండగ, డప్పుల పోటీలను జయప్రదం చేయండి

జగ్గయ్యపేట: మండల స్థాయిలో జరిగే డప్పుల పండగ, డప్పుల పోటీలను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి ఎం.కుటుంబరావు కోరారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండగల సందర్భంగా కెవిపిఎస్, ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 3న మార్కెట్ యార్డ్‌లో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అనుమంచిపల్లి, షేర్ మహమ్మద్ పేట, గండ్రాయి, మల్కాపురం గ్రామాల్లో బుధవారం డప్పుల పోటీలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కుటుంబరావు మాట్లాడుతూ డప్పులు పండగ కార్యక్రమానికి కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్రా మాల్యాద్రి, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.క్రాంతి కుమార్, కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు జి.నటరాజ్, కోట కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే కళాకారులు ఐదుగురు ఒక దళంగా నమోదు చేసుకోవాలని, ఒక్కొక్క దళం పోటీల్లో పాల్గొనే సమయం 15 నిమిషాలు ఉంటుందని, పోటీలో పాల్గొనే ప్రతి దళం డప్పు, గజ్జలు, డ్రెస్సులు ధరించాలని తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులుంటాయన్నారు. మరుగున పడుతున్న జానపద కళారూపాలను, కళాకారులకు ఆదరణ కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోటా కళ్యాణ్, డప్పు కళాకారులు నాగేశ్వరరావు, యంద్రాతి ప్రకాశరావు, ఆదిమల్ల సుధాకర్, పెద్ద పొంగు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన

జగ్గయ్యపేట: పట్టణంలోని డ్రైన్ నిర్మాణ పనులకు మంగళవారం పట్టణ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలోని 26 వార్డులో ఇసుక వాగు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక బురదమయంగా ఉంటుందని, కనీసం ఇంట్లోకి వెళ్ళడానికి కూడా దారి లేకుండా మురుగునీరు చేరుతుందని వార్డు కౌన్సిలర్ పాకలపాటి సుందరమ్మ కౌన్సిల్ సమావేశం నందు తెలియజేయగా మున్సిపల్ సాధారణ నిధుల సహాయంతో డ్రైనేజ్ నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు. జగ్గయ్యపేట పట్టణంలో ప్రతిష్టాత్మకంగా 150 అడుగులతో ఎత్తుతో నిర్మిస్తున్న జెండా నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, రావు, కౌన్సిలర్లు పాకలపాటి సుందరమ్మ, పాల్గొన్నారు.

పింఛను పంపిణీ

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రతినెలా ఒకటో తేదీన వాలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తుండటంతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని యువనాయకులు సామినేని ప్రసాద్ బాబు అన్నారు. వత్సవాయిలో ఎండిఒ కార్యాలయంలో మండల వ్యాప్తంగా పెరిగిన రూ.3 వేలు పింఛను పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు పెన్షన్ అందచేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడారు.

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణ


ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరిస్తున్న వెనిగళ్ల మురళీమోహన్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ప్రజాశక్తి దినపత్రిక 2024 నూతన క్యాలెండర్‌ను ఎంపిడిఒ రామకృష్ణ నాయక్, జన విజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్ చేతుల మీదుగా ఎంపిడిఒ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజాశక్తి ప్రజల పక్షం పోరాడుతూ మంచి గుర్తింపు సాధించిందని అన్నారు. ప్రజాశక్తికి ఎంతో ఘన చరిత్ర కలదని పాఠకుల అభిమానాన్ని చూరగొన్న పత్రిక ప్రజాశక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సమన్వయ కమిటీ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ విజయవాడలో సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్వయ క్యాలెండర్‌ఆవిష్కరించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కె.సురేష్ ఎపి నాయకులు లక్ష్మణ్, ఉమ్మడి కష్ణా జిల్లా ఇన్‌ఛార్జ్ వీరమల్ల రాంబాబు, ఎపి ఇన్‌ఛార్జ్ తిరుపతి సురేష్, నేషనల్ మీడియా ఇన్‌ఛార్జ్ శంకర్ సింగ్ వెస్ట్ గోదావరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రమ్య తెలంగాణ ఇన్‌ఛార్జ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


సమాచార హక్కు చట్టం న్యాయ పోరాట సమన్వయ కమిటీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విక్టర్ ప్రసాద్, తదితరుఉ

జెవివి కేలండర్ ఆవిష్కరణ


జెవివి కేలండర్ ఆవిష్కరిస్తున్న మామిడి సీతారామారావు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీచే ముద్రించబడిన జన విజ్ఞాన వేదిక 2024 కేలండర్‌ను డాక్టర్ మామిడి సీతారామారావు, వెనిగళ్ళ మురళీమోహన్, పెట్ల కామేశ్వరరావు, ఎస్‌కె.సర్దార్ సాహెబ్ ఆవిష్కరించారు. కొండపల్లి జెవివి కమిటీ సమావేశం డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్‌లో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి జెవివి కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్.నాగరాజు అధ్యక్షత వహించారు. ఎన్టీఆర్ జిల్లా చెకుముకి పోటీలు జనవరి 7న విజయవాడ కానూరులోని శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమీలో జరుగుతాయని మండలంలో చెకుముకి సైన్స్ పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానం పొందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొం టారని తెలిపారు. కొండపల్లి శాఖ కోశాధికారి చేతన్ మురళి, సభ్యులు బి.డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్యమే జగన్ లక్ష్యం

ప్రజాశక్తి - వీరులపాడు : వైద్య శిబిరాల ద్వారా సొంతూళ్ళలో వైద్య సేవలు అందించడమే కాకుండా.. అనారోగ్య బాధితులను ప్రభుత్వం చేపట్టి నడిపిస్తుందని డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు. జుజ్జూరులో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మంగళవారం ప్రారంభించారు. ముందుగా రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. తొలి దశలో భాగంగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్‌లలో 50 రోజుల పాటు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున వైద్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడి ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన ఆరోగ్య సురక్ష రెండో దశ ద్వారా వైద్య ఆరోగ్య సేవలు అందించే విషయంలో ఒక గ్రామాన్ని వదిలిపెట్టరాదన్న లక్ష్యాన్ని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరు గ్రామ సర్పంచ్ రామావతి కోటి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోటీరు శ్రీలక్ష్మి మండల పరిషత్ వైసిపి షేక్ నాగుల్ మీరా జెడ్పిటిసి కీర్తి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న సాయిబాబా

రేషన్ వాహనం తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో రేషన్ బియ్యం ఎండియు రేషన్ బియ్యం వాహనాలను నందిగామ ఆర్డీఓ పి సాయిబాబా తనిఖీ చేశారు. 14 వార్డు నెహ్రూ నగరం లో గత నెల రేషన్ బియ్యం అందలేదని పలువురు ఫిర్యాదు చేశారు. సదరు ఎండి యు ఆపరేటర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుల మేరకు అధికారులు తనిఖీ చేశారు. ప్రజలకు సక్రమంగా రేషన్ బియ్యం ఇవ్వకపోతే ఎండి ఆపరేటర్, డాలర్ల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ యాప్ లు డౌన్ లోడ్ చేసుకోవాలని, వాహనం ఎక్కడ వుందో తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ తహశీల్దారు నరసింహారావు, పి డి ఎస్ డి టి రామమూర్తి రెడ్డి పాల్గొన్నారు.


పరీక్షలు చేస్తున్న వైద్యులు

పేటలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రజా ఆరోగ్యానికి భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు మండలంలోని వేదాద్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ గుడారు పేరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి హెస్టాష్ స్టాల్త్ హారిక ఆర్తో చంద్రశేఖర్, కార్డియాలజిస్ట్ అనిల్, స్రవంతి, నాగమణి, గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు బుజ్జి నాయక్, సీనియర్ సెక్రటరీ శ్రావణ్ కుమార్ రెడ్డి, జూనియర్ సెక్రెటరీ అలుగొజు శేఖర్ బాబు, సచిలయం సిబ్బంది ఎఎన్ ఏం మాధవి, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ స్థలం పరిశీలన

ప్రజాశక్తి - తిరువూరు : 7న నారా చంద్రబాబునాయుడు తిరువూరు నిర్వహించనున్న బహిరంగ సభ స్థలాన్ని టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఆ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. అయ్యప్ప స్వామి దేవాలయం పక్కనే గల 15 ఎకరాల ఖాళీ స్థలంలో నిర్వహించబోయే బహిరంగ సభకు తిరువూరు నియోజవర్గం నుండి లక్షమంది వచ్చేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు నల్లగట్ల స్వామిదాస్, శావల దేవదత్తు, సుంకర కష్ణ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న నెట్టెం, తదితరులు

ప్రభుత్వం బెదిరింపులకు భయపడేదిలేదు

• సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు • 22వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె



మచిలీపట్నంలో అంగన్‌వాడీలకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేదిలేదని, ప్రభుత్వ బెదిరింపులకు భయపడేదిలేదని అంగన్వాడీ కార్యకర్తలు హెచ్చరించారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద చేపట్టిన సమ్మె మంగళవారానికి 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మెడకు ఉరితాళ్లు బిగించుకుని నిరసన తెలిపారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు మద్దతు తెలిపి మాట్లాడుతూ గత 22 రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పరిష్కార చర్యలు తీసుకోకపోగా సమస్యను జటిలం చేస్తుందన్నారు. ఇప్పటివరకు శాంతియుతంగా సమ్మె జరిగిందని బుధవారం నుండి సమ్మె రెండో దశ ప్రారంభిస్తున్నామన్నారు. రెండో దశలో కలెక్టరేట్ల వద్ద బైటాయింపు, ముట్టడి వంటి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అప్పటికీ ప్రభుత్వం దిగి రాకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నాలుగు సార్లు చర్చల పేరుతో పిలిచి డిమాండ్స్ పరిష్కారంపై చర్చించకుండా బెదిరింపు ధోరణి అవలంభిస్తోందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.రమాదేవి, సెక్టార్ అధ్యక్ష, కార్యదర్శులు పి.రెజీనా, రాణి, సిఐటియు జిల్లా కోశాధికారి బూరా సుబ్రమణ్యం, మండల కార్యదర్శి సిహెచ్.జయరావు, నాంచారమ్మ, లక్ష్మి, అంజలి, విజయశ్రీ, సీతారత్నం, రత్నకుమారి, సుజాత, సౌజన్య, స్వర్ణలత పాల్గొన్నారు. **గన్నవరం:** గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల చేస్తున్న ఆందోళనకు డప్పు కళాకారులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేటి మురళీ మాట్లాడుతూ ప్రపంచమంతా ఆనందంగా నూతన సంవత్సర వేడుకల్లో ఉంటే ఆంధ్రప్రదేశ్లో మాత్రం బతుకు భారమై వేతనాలు పెంచాలంటూ అంగన్వాడీలు ఉద్యమించాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘం నాయకులు రమాదేవి, సిఐటియు నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు, బెజవాడ తాతబ్బాయి, బి.శ్రీను పాల్గొన్నారు. **బంటుమిల్లి:** బంటుమిల్లి బస్టాండ్ సెంటర్లో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అనంతరం దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.నరసింహారావు, మండల కార్యదర్శి మాజేటి శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ గోష్,శ్రామిక మహిళ కన్వీనర్ ధనశ్రీ, మహిళా సంఘం మండల కార్యదర్శి మాజేటి పద్మ పాల్గొన్నారు. **గుడివాడ రూరల్:** అంగన్‌వాడిల సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించకుంటే అన్ని ప్రజా సంఘాల మద్దతుతో సమ్మెను ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి హెచ్చరించారు. ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడిలు చేపట్టిన సమ్మె మంగళవారానికి 22వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తుందని ప్రభుత్వం దిగి వచ్చే వరకు అంగన్‌వాడిల సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. అంగన్‌వాడిలు ర్యాలీగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లి అక్కడ నేలపై కూర్చొని తమ నిరసన తెలియజేశారు. ఆర్డీవో పద్మావతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు యెండూరి గీత, కార్యదర్శి తూమేటి వాణి, గుడివాడ ప్రాజెక్టు సెక్టార్ నాయకురాళ్లు అయ్యార్ అమ్మాజి, నూనె మేరి కుమారి, వరలక్ష్మి, జ్యోతి, అరుణ, త్రివేణి తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ప్రాజెక్టు ఏరియా పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు. వీరికి సిపిఎం నాయకులు బండి ఆదిశేషు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధోనే సహదేవుడు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల, జ్యోతి, ఎ.నాగమణి, పాములమ్మ, గాదె సుశీల, కె విజయ, రాణి, ఎం.సుధారాణి పాల్గొన్నారు. **మొవ్వ:** దున్నపోతుకు వినతిపత్రం అందించి అంగన్వాడీలు వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం దీక్షను కొనసాగించారు. అంగన్వాడీల ఆందోళనకు సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షులు ఆర్.రఘు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు చేబ్రోలు బసవపూర్ణ, సీఐటీయూ నాయకులు కరీముల్లా సంఘీభావం తెలిపారు. **కంకిపాడు:** అంగన్‌వాడీల సమ్మెకు సిఐటియు జిల్లా నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నళినికుమారి, ఎం రేవతి, రమాదేవి, విజయలక్ష్మి, కనకరత్నం పాల్గొన్నారు. **పామర్రు:** పామర్రులో సిఐటియు మాజీ అధ్యక్షులు ఆర్.రఘు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్ మద్దతు తెలిపారు. ఉమారాణి, స్వర్ణలత, రత్న, పద్మ, గంగాధర్, విల్సన్, నాగభూషణం పాల్గొన్నారు.



బంటుమిల్లిలో...



మొవ్వలో...



అవనిగడ్డలో...



గుడివాడలో...



గన్నవరంలో...



కంకిపాడులో...



పామర్రులో...

మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే

యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షరాలు జొన్నలగడ్డ ఝాన్సీ కొనియాడారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గహం లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొడాలి శర్మ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ ఝాన్సీ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివద్ధికి కషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని కొనియాడారు. పూలే దంపతులు వీరి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారని, సావిత్రిబాయి లాంటి మహనీయులని ఆదర్శంగా తీసుకోవాలని వాళ్ల జీవిత ఆశయాలు అందరూ చదవాలని సూచించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని ప్రభుత్వం జాతీయ ఉపాధ్యాయ మహిళా దినోత్సవం గా ఆమె పుట్టినరోజు ప్రకటించాలని డిమాండ్ చేశారు.వితతంతువులకు శిరోముండనం చేయవద్దని క్షురకులను చైతన్య పరిచి వారితో ఉద్యమాలు చేసిన ఘనత అమేదని గుర్తు చేశారు. నేటి తరానికి వారి ఆశయాలు ఆలోచనలు ముందుకు తీసుకెళ్లడానికి సమాజంలో అందరూ కలిసి కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఎన్.నటరాజరాణి, పూలే విజ్ఞాన కేంద్ర కన్వీనర్ పామర్తి నాగయ్య, కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు మిరియాల ఆనంద్ బెనర్జీ, ఐద్వా మచిలీపట్నం అధ్యక్షురాలు కే సుజాత, సిఐటియు నాయకులు బూరా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ

గాంధీ విగ్రహానికి కార్మికుల వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు: మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాజేష్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను ఉద్యోగ భద్రత కల్పించాలని మంగళవారం గాంధీ విగ్రహానికి అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్ చేస్తానని హామీనిచ్చి .గెలిచిన తర్వాత ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడంలో తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చింతయ్య, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, కమిటీ సభ్యులు సుజాత, తిలక్కు, దుర్గమ్మ, శివయ్య తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ:** గుడివాడ ఆర్డిఓ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, కౌలు రైతు సంఘం నాయకుడు బివి శ్రీనివాస్, మున్సిపల్ వర్కర్స్ ధనాల సత్యనారాయణ, ముత్యాల ఏడుకొండలు, సోమేశ్వరరావు పాల్గొన్నారు. **పెనమలూరు:** వైఎస్సార్ తాడిగడపలో మున్సిపల్ కార్మికులు నోటికి నల్లబ్యాడ్జీలు కట్టుకుని నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు అన్నె వేణుగోపాల కృష్ణమూర్తి, చిట్టిబాబు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, సరళ, ఏడుకొండలరావు, రత్నకర్ణ, దుర్గారావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



ఉయ్యూరులో...



తాడిగడపలో...

అంగన్వాడీల సమ్మె నేపథ్యంలో కలెక్టర్ ప్రకటన

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు 11 డిమాండ్లతో గత నెల 12వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన ఇలా ఉంది. మంత్రుల బందం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ముఖ్య కార్యదర్శి మహిళా అభివద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఆర్థిక శాఖ వివిధ స్థాయిల్లో ప్రభుత్వం అనేక దఫాలుగా చర్చలు జరిపింది. ఆ తర్వాత ప్రభుత్వం కొన్ని డిమాండ్లను అంగీకరించింది. తదనుగుణంగా ప్రభుత్వం జిఓలను జారీ చేసింది. అందరికీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. పెండింగ్లో ఉన్న అద్దెలు, కూరగాయల పోపు దినుసులు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఖర్చులు, నిర్వహణ ఛార్జీలు విడుదల చేసింది. అంగన్వాడీ హెల్పర్ను అంగన్వాడీ వర్కర్‌గా ఉద్యోగోన్నతి కల్పించేందుకు వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ గత నెల 20న జిఓ ఎంఎస్.నెం. 44 జారీ చేసింది. అంగన్వాడీ కార్యకర్తలకు నెలకు ఒకసారి టిఎ, డిఎ, అంగన్వాడీ హెల్పర్లకు ద్వైమాసిక టిఎ, డిఎ క్లెయిమ్ చేయడానికి మెమో జారీ చేసింది. ఈ ఆదేశాలు జారీ చేసిన తేదీ నుంచి అమలులోకి వస్తాయి.

కలెక్టరేట్ ముట్టడికి అనుమతిలేదు : పోలీసులు

అంగన్‌వాడీలు బుధవారం నిర్వహించతలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి అనుమతి లేదని పోలీసు నిబంధనలకు విరుద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తే సెక్షన్ 149 సిఆర్‌పిసి ప్రకారం చర్యలు తీసుకుంటామని సత్యనారాయణపురం పోలీసులు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సిఐ విడుదల చేసిన ప్రకటన ప్రకారం... ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా కమిషనరేట్ పరిధిలోని సెక్షన్ 144 (2) సిఆర్‌పిసి, సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉన్న దృష్ట్యా ర్యాలీలు, ముట్టడికి ఎటువంటి అనుమతి లేదన్నారు. వీటిని అతిక్రమిస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధర్నా చౌక్ వద్ద ముందస్తున్న అనుమతితో కార్యక్రమాన్ని నిర్వహించుకోవచ్చునని తెలిపారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు జిల్లాలో ప్రణాళిక ప్రకారం సజావుగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. మంగళవారం విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలను ఆయన పరిశీలించారు. క్రీడాకారులతో మాట్లాడారు. క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈసందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ జీవితంలో క్రీడల ప్రాధాన్యాన్ని చాటిచెప్పి.. అవగాహన పెంపొందించి, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలను జీవనశైలిలో భాగంగా చేసుకునేలా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. మట్టిలో మాణిక్యాలను గుర్తించి, వారిని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దాలనే ఉన్నత లక్ష్యంతోనూ ఈ బహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలను ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా క్రీడల అభివద్ధి అధికారి (డీఎస్‌డీవో) ఎస్‌ఏ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

సిపి కాంతిరాణా టాటా

ప్రజాశక్తి-విజయవాడ : భవానీ దీక్షల మాల విరమణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నగర పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటా అన్నారు. మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని లయోలా ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన బందోబస్తు సమావేశంలో భవానీ దీక్షల విరమణ భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనాల్ రోడ్డులోని వినాయకుడి గుడి వద్ద నుండి క్యూ లైన్లు ప్రారంభమై ఘాట్ రోడ్డు మీదుగా క్యూలైన్లలో దర్శనానికి వెళ్ళాలని అన్నారు. అనంతరం కొండ దిగువ భాగాన మహామండపం వద్ద ఇరుముడి, హోమగుండాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీక్షల విరమణ బందోబస్తును (లా అండ్ ఆర్డర్ -26, ట్రాఫిక్ -08) మొత్తం 34 సెక్టార్లుగా విభజించి వివిధ జిల్లాల నుండి, ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ నుండి మొత్తం 4,200 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఈసమావేశంలో డిసిపిలు విశాల్ గున్ని, అజిత వేజెండ్ల, ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి, మోకా సత్తిబాబు, కె.చక్రవర్తి, ఎస్‌బిఎడిసిపి సి.హెచ్.లక్ష్మీపతి, ట్రాఫిక్ ఎ డిసిపి డి.ప్రసాద్, వెస్ట్ ఎసిపి డాక్టర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

రసాయన విపత్తు నిర్వహణ ప్రణాళిక : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాకు సంబంధించి పరిశ్రమల్లో రసాయన విపత్తు నిర్వహణకు సంబంధించి అనుభవమున్న సంస్థతో ఆఫ్‌సైట్ అత్యవసర ప్రణాళిక(ఓఈపీ)కు రూపకల్పన చేయనున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు అధ్యక్షతన పారిశ్రామిక అత్యవసర స్పందన కమిటీ (ఐఈఆర్‌సీ) సమావేశం జరిగింది. జిల్లాకు సంబంధించి ఆఫ్‌సైట్ అత్యవసర ప్రణాళిక రూపకల్పనపై వివిధ శాఖల అధికారులు, సంస్థల ప్రతినిధులు సభ్యులుగా గల కమిటీ చర్చించింది. ప్రణాళిక రూపకల్పనకు కొటేషన్లు సమర్పించిన సంస్థలు అందించిన నివేదికలను కలెక్టర్ డిల్లీరావు.. ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం ప్రణాళిక రూపకల్పన బాధ్యతలను చోళమండలం ఎంఎస్ రిస్క్ సర్వీసెస్ లిమిటెడ్ (చెన్నై)కు అప్పగించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జిల్లాలో భారీ ప్రమాదాలు జరిగేందుకు అవకాశమున్నవి (మేజర్ యాక్సిడెంట్ హాజార్డ్స్) ఎనిమిది పరిశ్రమలు ఉన్నాయన్నారు. ఈసమావేశంలో డీఎఫ్‌వో ఏవీ శంకరరావు, ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ టి.రాజు, ఐవోసీఎల్ టెర్మినల్ (కొండపల్లి) ప్లాంట్ హెడ్ ఐ.శ్రీనివాస్, బీపీసీఎల్ ప్లాంట్ హెడ్ సుభాష్ చందు, హెచ్‌పీసీఎల్ టెర్మినల్ (కొండపల్లి) ప్లాంట్ హెడ్ బి.రాజశేఖర్, పాల్గొన్నారు.

నేడు జనసేనలోకి బాడిత శంకర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాధా -రంగ మిత్రమండలిలో కీలక పాత్ర పోషించిన బాడిత శంకర్ బుధవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరుతున్నారు.

మొదటిపేజీ తరువాయి

మల్లాది అవుట్

జగన్ ప్రభుత్వంలో మొదటి మంత్రివర్గ విస్తరణలో దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేశారు. రెండున్నరేళ్ల తర్వాత మంత్రివర్గ విస్తరణ, చేర్పులు, మార్పుల నేపథ్యంలో ఆయనను మంత్రి పదవి నుండి తొలగించారు. తదనంతరం వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. పశ్చిమం సీటు తనకే వస్తుందని వెలంపల్లి ఆశించినా ఫలితం రాలేదు. సెంట్రల్‌పై వెలంపల్లి విముఖత చూపినట్లు తెలిసింది. సెంట్రల్‌లో మార్పు నేపథ్యంలో సెంట్రల్ సిట్టింగ్ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణుకు రాబోయే సాధారణ ఎన్నికల్లో టికెట్ దక్కేఛాన్స్ లేకుండా పోయినట్లే. ఇటీవల నిర్వహించిన సర్వేలో విష్ణు పదో ర్యాంక్‌కు పడిపోయినట్లు, నియోజకవర్గంలోని సొంత పార్టీ కార్పొరేటర్ల నుంచే ఆయనకు వ్యతిరేకత ఉన్నట్లు తెలియడంతో ఈ మార్పు చేసినట్లు తెలిసింది. అంతేగాక ప్రజల్లో కూడా అంతగా క్రేజ్ లేకపోవడంతో మార్పు చేసినట్లు తెలిసింది.

కార్పొరేటర్ నుంచి ఇన్చార్జి స్థాయి వరకు ఎదిగిన ఆసిఫ్

మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్న పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జిగా మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్, మాజీ కార్పొరేటర్ షేక్ ఆసిఫ్‌ను నియమించింది. ఆయనకు 2017-18లో కూడా పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించిన విషయం విధితమే. గత నగరపాలక సంస్థ ఎన్నికలలో కార్పొరేటర్‌గా షేక్ ఆసిఫ్ గెలుపొందారు. అయితే 2019 ఎన్నికలకు ముందు వెలంపల్లి వైసిపిలో చేరడంతో ఆసిఫ్‌ను కాదని వెలంపల్లికి పశ్చిమ బాధ్యతలు అప్పగించారు. వచ్చే ఎన్నికల్లో ఇన్చార్జులే ఆయా నియోజకవర్గాల నుంచి పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశం ఉంది.

మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి

క్రెడిట్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మత్స్యకారులకు రాయితీ రుణాల చెక్కులు అందజేశారు. అలాగే నూతన సంవత్సర కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 50 శాతం సబ్సిడీతో కూడిన రెండు ఐచర్ వాహనాలను, ఫిషాంధ్ర ఒక మొబైల్ ఆటో, రెండు మోపెడ్లను లబ్ధిదారులకు అందించారు. రూ.30 లక్షల విలువైన కిసాన్ క్రెడిట్ కార్డులను మత్స్యకారులకు అందించారు. ఆక్వా రంగంలో సమస్యలపై కేంద్ర మంత్రికి గాదె నారాయణ, విష్ణు, అవనిగడ్డ రవీంద్రబాబు తదితరులు వివరించారు. ఆక్వా పరిశ్రమలో మేతల ధరలు తగ్గించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. మత్స్యకారుల్లో విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సముద్రంలో బోట్లు మునిగితే బీమా చెల్లించాలని, బోట్లు, వలలు, ఇంజన్ కు వేర్వేరుగా సబ్సిడీ ఇవ్వాలని, కేసీసీ రుణాన్ని రూ.1.60 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలని మత్స్యకారులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా దంపతులు, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్ రావు, ఏపీ మత్స్యశాఖ కమిషనర్ కె.కన్నబాబు, జాయింట్ సెక్రటరీ నీతూ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ సంజయ్ పాండే, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, కష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, డాక్టర్ ఎల్ ఎన్ మూర్తి, ఎఫ్ డి సి ఆంటోనీ జేవియర్, వి.శ్రీనివాసరావు, డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిషరీస్, డిప్యూటీ కన్సల్టెంట్, ఫిషరీస్ విభాగం,డాక్టర్ సంజయ్ పాండే , కష్ణాజిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఎన్. శ్రీనివాస రావు,ఆర్డీవో ఎం.వాణి పాల్గొన్నారు.

నేటి నుండి భవానీ దీక్షల విరమణ

భవానీలు గిరిప్రదక్షిణ అనంతరం దుర్గమ్మను దర్శించుకుంటారు. అనంతరం హోమగుండాల వద్ద గురుభవానీలు భవానీల మాల విమరణను నిర్వహిస్తారు. దీక్షా విరమణలకు దేవాలయ అధికారులు నాలుగు హోమగుండాలు సిద్ధం చేశారు. మొదటిరోజు బుధవారం ఉదయం 6.30 గంటల నుంచి భవానీ దీక్షా విరమణలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఇఓ రామారావు, ఛైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. ఉచిత ప్రసాదంలో భాగంగా 20 గ్రాముల ఉచిత లడ్డు ఇవ్వనున్నారు. అన్నీ కౌంటర్లలో టికెట్లు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని, సీతమ్మ వారి పాదాలు, పున్నమి, భవానీ ఘాట్‌లలో కేశఖండన శాలలు, స్నానానికి 800 షవర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గత సంవత్సరం సుమారు 15 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచగా, ఈ ఏడాది 17 లక్షల లడ్డు ప్రసాదాలు సిద్ధం చేస్తున్నారు. దాని కోసం కనకదుర్గా నగర్‌లో సుమారు పదకొండు లడ్డూ ప్రసాద కౌంటర్లను ఏర్పాటు చేశారు. గిరి ప్రదక్షి చేసే భవానీల కోసం కొండ చుట్టూ 15 వైద్య శిబిరాలు, మంచినీరు అందుబాటులో ఉంచుతున్నారు. మహిళలు బట్టలు మార్చుకోవటానికి సీతమ్మవారి పాదాల వద్ద పది, పున్నమి ఘాట్ వద్ద రెండు, భవానీఘాట్ వద్ద రెండు ప్రత్యేక గదులు ఏర్పాటు చేశారు.

భవానీ దీక్షా విరమణ ఏర్పాట్లు పరిశీలించిన డిఐజి

భవానీ దీక్షా విరమణ ఏర్పాట్లను మంగళవారం డిఐజి విశాల్ గున్ని, ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ సురేష్ రెడ్డి, దుర్గగుడి అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లపై సమీక్ష

ఈ నెల 3వ తేదీ నుండి 7 వరకు జరిగే భవానీ దీక్ష విరమణలపై మంగళవారం మోడల్ గెస్ట్ హౌస్‌లో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, నగర పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాస్, ఎంఎల్‌సి ఎం.డి.రూహుల్లా, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకరన్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఆలయ ఇఓ కెఎస్ రామరావు, ఏసిపి డా. హనుమంతరావు, ఆలయ ఇఇలు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమ పాల్గొన్నారు.



నరేష్‌బాబుకు డాక్టరేట్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా విశ్వవిద్యాలయం మచిలీపట్నంలోని రసాయనశాస్త్ర విభాగంలో పూర్తి సమయం పరిశోధన విద్యార్థిగా పనిచేస్తున్న గచ్చకాయల నరేష్ బాబుకి సూక్ష్మ రసాయనశాస్త్రంలో చేసిన పరిశోధనలకు మంగళవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి. జ్ఞానమణి డాక్టరేట్ పట్టాను అందించారు. సోల్-జెల్ ఆటో కంబషన్ పద్ధతి ద్వారా కోబాల్ట్ ఫెరైట్ మరియు కోబాల్ట్ నియోడిమియం ఫెరైట్ నానోమెటీరియల్స్ యొక్క నిర్మాణ, అయస్కాంత మరియు విద్యుద్వాహక లక్షణాలపై ఎంచుకున్న కిలేటింగ్ ఏజెంట్ల ప్రభావం అనే అంశంపై తన పరిశోధనలను కృష్ణా విశ్వవిద్యాలయ రసాయనశాస్త్ర విభాగధిపతి డా.డి. రామశేఖరరెడ్డి పర్యవేక్షణలో గత మూడు సంవత్సరాలుగా పని చేసి ఆరు పరిశోధన పత్రాలుగా అంతర్జాతీయ స్థాయిలో ప్రచురించి ఈ పట్టాను పొందారు. , విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి. జ్ఞానమణి, రిజిస్ట్రార్ పి. వీరబ్రహ్మాచారి, మరియు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై.కె. సుందరకృష్ణ అతనిని అభినందించారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-పెదపారుపూడి: రాష్ట్రం భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు రావాలని పామర్రు టిడిపి ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం రాత్రి పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామంలో బీసీ సామాజిక వర్గానికి సంబంధించిన 50 కుటుంబాలకు చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. సూరపనేని సత్యనారాయణ నాయకత్వంలో వర్ల కుమార్ రాజా సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రమేష్ చౌదరి చెరుకూరి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండలంలోని విన్నకోట శివారు జేమ్స్ పేట నుంచి చిన్నగొన్నూరు వెళ్ళే రహదారి పూర్తిగా పాడవటంతో చింతల గుంట, కట్టవాని చెరువు, తాడిచర్ల, పురుటిపాడు, చిన్నగొన్నూరు గ్రామాల ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామస్థులు టిడిపి గుడివాడ నియోజికవర్గ ఇన్చార్జ వెనిగండ్ల రాముకు పరిస్థితిని వివరించి సాయం కోరగా వెంటనే స్పందించిన వెనిగండ్ల రాము రోడ్డు మరమత్తులకు తనవంతు సాయంగా 6 టిప్పర్ల జీఎస్బీ(గ్రావెల్) మెటీరియల్ ఇచ్చి రోడ్డు మరమత్తులు నిర్వహించారు. రెండు కిలోమీటర్లు రోడ్డు వేయటం కారణంగా చాలా కాలంగా ప్రజలు పడుతున్నఇబ్బందులు తీరాయని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

హామీలు అమలు చేయకుంటే ఆత్మహత్యలే శరణ్యం

సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్స్ పరిష్కరించాలని, గత ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన సమ్మె మంగళ వారానికి 14వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మెడకు ఉరి తాళు బిగించుకొని తమ నిరసనను తెలియజేశారు.సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పి.పోతురాజు ,ఎస్.శివ నాగరాజు లు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లు అమలు చేయాలని శాంతి యుతంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా మొండి వైఖరి



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

అవలంబిస్తున్నదని మండి పడ్డారు.హామీలు అమలు చేయకుంటే మాకు ఆత్మ హత్యలే శరణ్యం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎల్ రాజేష్ బాబు, ప్రోగ్రామింగ్ కో-ఆర్డినేటర్ ఎం.నాగార్జున, కోశాధికారి ఎం.ప్రశాంతితో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

బసవరావు జీవితం అందరికీ ఆదర్శం

సిపిఎం జిల్లా కార్యదర్శి నరసింహారావు

ప్రజాశక్తి-గన్నవరం: పేద ప్రజల అభ్యున్నతి కోసం సాగిన పోరాటంలో తన ప్రాణాలను అర్పించిన జాస్తి బసవరావు పోరాట పటిమ ప్రతిఒక్కరికి ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. మంగళవారం



మాట్లాడుతున్న నరసింహారావు

గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో జాస్తి బసవరావు వర్ధంతి కార్యక్రమం జరిగింది. బసవరావు చిత్రపటానికి నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ పొట్లూరి బసవరావు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. నాయకులు సుదాబత్తుల బుజ్జి అధ్యక్షతన జరిగిన సభలో నరసింహారావు మాట్లాడుతూ అమరులు ఆశించిన ప్రజారాజ్యం ఇంకా రాలేదు అన్నారు. పాలకులు కార్పొరేట్ శక్తులకు ఉడిగం చేయడం వల్ల పేదల బతుకులు చిందమౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు, రైతులకు కష్టాలు కన్నీళ్లే మిగిలాయన్నారు. రాష్ట్రంలో కూడా పాలకులు బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఈ పాలకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఏఎంసీ మాజీ చైర్మన్ పొట్లూరి బసవరావు మాట్లాడుతూ జీవితకాలం ఎర్రజెండా నీడలో ఉండటమంటే గొప్ప విషయం అన్నారు. ప్రజా సమస్యలపై సమరసిర పోరాటాలు చేసేది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, మల్లంపల్లి జయమ్మ, మల్లంపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం

శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం పరిధిలోని నాలుగు పశు వైద్య కళాశాలలు, ఒక డైరీ టెక్నాలజీ కళాశాలల నడుమ 12వ అంతర కళాశాల ఆటలు, సాంస్కృతిక పోటీలు ఎన్‌టిఆర్ పశు వైద్య కళాశాలలో 3వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నట్లు వెటర్నరీ కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ తెలిపారు. ఐదు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

ఐదో రోజుకు 'ఆడుదాం ఆంధ్ర'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు మండలము లోని 17 గ్రామ సచివాలయములలోని అంగలూరు, చంద్రాల, శేరి కలవపూడి క్రికెట్ జట్లు డోకిపర్రు జిల్లా పరిషత్, కౌతవరం జిల్లా పరిషత్ హైస్కులు గ్రౌండ్స్‌లో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్ , ఇన్ చార్జ్ మండల పరిషత్ అభివద్ధి అధికారి వి.దిలీప్‌కుమార్ , తహాశీల్దారు అబ్దుల్ రెహామాన్ మస్తాన్ పాల్గొన్నారు.

టిఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో వేడుకలు

ప్రజాశక్తి-కోడూరు: కోడూరులోని టిఎస్ఆర్ మార్ట్ వద్ద సోమవారం రాత్రి టిఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ తిరుపతి శ్రీనివాసరావు పేదల పాలిట ఒక వరం అన్నారు. కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయడంలో ముందుంటారన్నారు. క్రిస్మస్ రోజున పది వేల మందికి అన్నదానం చేయడం మామూలు విషయం కాదన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలకు ఎంతో సేవ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్ గ్రూప్ అండ్ మార్ట్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు, పాస్టర్ కోట కరుణకుమార్, కోడూరు మండలం వైసిపి కన్వీనర్ పరిసే మాధవరావు,



ఎంపీటీసీ బడే హేమ గంగాధర్, టిడిపి కోడూరు టౌన్ అధ్యక్షులు పూతబోయిన శ్రీనివాసరావు, కోడూరు మండలం బిసి సేన అధ్యక్షులు కొండవీటి సురేష్, ప్రముఖ వ్యాపారస్తులు బూరగడ్డ హరినాద్ బాబు, బూరగడ్డ రాముడు, అద్దేపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రెండో విడత ఆరోగ్య సురక్ష ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడరూరల్: ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి గద్దె పుష్పరాణి పేర్కొన్నారు. గుడివాడ మండలం బొమ్ములూరులో మంగళవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను ఆమె ప్రారంభించారు. రోగులను పరిక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోళ్ల రామకృష్ణ, మండలాధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, మార్కెట్‌యార్డు చైర్మన్ మట్టా నాగమణి, మండల వ్యవసాయ సలహా కమిటి చైర్మన్ మేకల సత్యనారాయణ, గ్రామ ప్రత్యేకాధికారి అట్లూరి వెంకటేశ్వరరావు, ఎంపిడివో అనగాని వెంకటరమణ పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మండల పరిధిలోని వడ్లమన్నాడు గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గతంలో కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్ల జోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికల జ్యోతిలత, ఇంచార్జి ఎంపీడీఓ దిలీప్‌కుమార్, ఉప సర్పంచ్ రాంబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు శేషం గోపి, పిన్నేరు ప్రభాకర్ రావు, కార్యదర్శి సిహెచ్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. **కోడూరు:** ప్రజలందరి ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ అన్నారు. కోడూరు మండల పరిధిలోని రామకష్ణాపురం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పరిసే మాధవరావు, దేవనబోయిన వెంకటేశ్వరరావు, బడే హేమ గంగాధర్, వెన్న ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఏడుకొండలు పాల్గొన్నారు. **ఉంగుటూరు:** తరిగొప్పల గ్రామంలో ఎంపీడీవో శేషగిరిరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పింఛను పెంపు వారోత్సవాలు

ప్రజాశక్తి-చల్లపల్లి: వైసీపీ ప్రభుత్వంలో నిరుపేదలకు పింఛన్లు ఠంచనుగా అందిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. చల్లపల్లిలో పింఛను వారోత్సవాల్లో భాగంగా నిరుపేదలకు పెంచిన పింఛన్లు, నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి చినరాట్నాలు, ఈఓఆర్‌డి బూరెపల్లి అశోక్ కుమార్, పురిటిగడ్డ, వక్కలగడ్డ గ్రామ సర్పంచులు మాతంగి రమ్య, వల్లూరి ఉమా పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం వైఎస్సార్ పెన్షన్ పెంపు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం మాజీ ఉపాధ్యక్షులు పాలేటి చంటి, వైస్ ఎంపీపీ శాయన రవికుమార్, బ్యాంక్ డైరెక్టర్ పడమట సుజాత పాల్గొన్నారు. **గుడివాడ:** గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలో వైయస్సార్ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గుడివాడ పట్టణ పరిధిలో నూతనంగా మంజూరైన 233 మంది లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ వి.మురళీకష్ణ, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివద్ధి కమిటీ చైర్మన్ ఎం.వి.నారాయణరెడ్డి, నాయకులు చింతల భాస్కరరావు, పాలేటి చంటి, షేక్ సయ్యద్, షేక్ బాజీ, రేమల్లి నీలాకాంత్, నైనవరపు శేషుబాబు, వీరిశెట్టి నరసింహారావు, చుండూరి శేఖర్, అల్లం రామ్మోహన్రావు, అల్లం సూర్యప్రభ తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద పెంచిన రూ.3 వేల పింఛన్‌ను అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేమూరి రజని కుమారి, జడ్పీటీసీ తుమ్మల మురళీకష్ణ, మంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, సర్పంచ్లు డి.శాంతకుమారి, రాచూరి ప్రసాద్‌బాబు, గుత్తికొండ రామారావు పాల్గొన్నారు.



చల్లపల్లిలో పింఛన్లు పంపిణీ

పంచాయతీ వ్యవస్థను కాపాడుకుందాం : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ అన్నారని, అటువంటి పల్లెలు అభివద్ధిలో అత్యంత కీలకమైన పంచాయతీరాజ్ వ్యవస్థ ఆంధ్ర రాష్ట్రంలో నేడు తీవ్ర సంక్షోభంలో ఉందని టిడిపి మాజీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన అభివద్ధిలో కీలకమైన ప్రజాప్రతినిత పాత్రను అత్యంత దారుణంగా తయారయిందన్నారు.నిధులు లేవు అధికారాలు లేవు అభివద్ధి కూసే లేదు గ్రామీణ అభివద్ధికి వెన్నుముకగా ఉండే గ్రామ సర్పంచ్లు కనీస గౌరవం లేదన్నారు.అన్ని వ్యవస్థలను నాశనం చేస్తున్న వైసిపి ప్రభుత్వం లో పంచాయతీరాజ్ వ్యవస్థ కనుమరుగవుతుందన్నారు. పల్లెల అభివద్ధికి ఉపయోగించాల్సిన 14 15 ఆర్థిక సంఘం నిధులను దారి మళ్ళించి గ్రామాలను అంధకారం చేసిన ప్రభుత్వంపై పోరాడుతాం అన్నారు.హక్కుల కోసం జరిగిన పోరాటాన్ని ప్రభుత్వం అనిచివేసింది ప్రభుత్వ వేధింపులు భరించలేక రాష్ట్రంలో 20 మంది సర్పంచ్లు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాదకరం అన్నారు.మన హక్కుల కోసం జరగబోయే పోరాట సభ బుధవారం మంగళగిరి సికే కన్వెన్సన్ లో మాజీ ముక్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరగబోవు పంచాయతీరాజ్ ఛాంబర్ స్థానిక సంస్థల మీటింగ్కు ప్రతిపక్ష పార్టీలు అన్నీ హాజరవుతున్నాయి కనుక సర్పంచ్ లందరూ మాజీ సర్పంచులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ మాజీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు ఎంపీపీలు, అందరూ ఈ సమావేశానికి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పంచాయతీరాజ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి సర్పంచ్ కాగిత గోపాలరావు, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్ రావు, మండల పార్టీ అధ్యక్షులు కుంచే దుర్గాప్రసాద్ నాని, మాజీ హాస్పిటల్ చైర్మన్ తలారి సోమశేఖర రావు, పట్టణ పార్టీ కార్యదర్శి పిప్పళ్ళ కాంతారావు, కార్పొరేటర్లు దేవరపల్లి అనిత, దింటకుర్తి సుధాకర్, సర్పంచ్ సిరివెళ్ల సాంబయ్య పాల్గొన్నారు.





కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎఎండి ఇంతియాజ్ తదితరులు

ఉర్దూ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి

రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ.ఎమ్.డి.ఇంతియాజ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ (రూట ఏ.పి.) ఉర్దూ పాఠశాలల, టీచర్ల సమస్యల పరిష్కారం కోసం అవిరళ కషి చేస్తున్నారని, ఏవైనా సమస్యల గురించి తన దష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ.ఎమ్.డి.ఇంతియాజ్ అన్నారు. మంగళవారం ఆర్.టి.సి.బస్టాండ్‌లో గల సెర్ప్ కార్యాలయంలో రూట 2024 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రూట రాష్ట్ర అధ్యక్షులు లయన్ ఎమ్మెస్ ఇమామ్ బాషా, అసోసియేట్ ప్రెసిడెంట్ అబ్దుల్ మునాఫ్, సహాయ ఆర్థిక కార్యదర్శి ఎమ్.డి.రఫీ, ఎన్.టి.ఆర్.జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఇక్బాల్ పాషా, సమగ్ర శిక్ష ఉర్దూ విద్యా విభాగం అధికారి అబ్దుల్ గనీ పాల్గొన్నారు. అనంతరం కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఇంతియాజ్‌ను ఉర్దూ డి.ఐ.సాదతుల్ల, రూట అధ్యక్షులు ఇమామ్ బాషా సన్మానించారు.



ఇంగ్లీషు ఒలంపియాడ్‌లో నాగార్జున విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - తిరువూరు : ఢిల్లీకి చెందిన సాఫ్ నిర్వహించిన అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో తిరువూరు నాగార్జున పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. బి.జాహిత, సాయిచరణ్, ఎం.డి.షఫిఉల్లా, ఎం.వర్షితా సమైఖ్య, ఎన్.సాయిశ్రీ వైశాలిలు విజేతలుగా నిలిచి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారని ప్రిన్సిపల్ కె.నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్‌తో పాటు కరెస్పాండెంట్ వి.నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఆర్. సురేష్, నాగా ర్జున కళాశాల డైరెక్టర్స్ కె.శేషగిరిరావు, ఉపాధ్యాయులు అధ్యాపకులు అభినందించారు.

నగరంలో స్విగ్గీ సేవల విస్తరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరానికి విలువైన సేవలను అందించాలనే ఉద్దేశంతో స్విగ్గీ సేవలను విస్తరిస్తున్నట్లు సంస్థ బిజినెస్ హెడ్ వి.పి.సిద్దార్థ అన్నారు. మొగల్‌రాజపురంలోని స్విగ్గీ డెలివరీ పాయింట్ వద్ద ఆయన ఏర్పాటుచేసిన సమావేశంలో మంగళవారం ఉదయం మాట్లాడారు. విజయవాడ నగరం వ్యాపార, వాణిజ్య కేంద్రంగా విరాజిల్లుతుందని అయితే ఇక్కడకు అనేక మంది రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఎక్కువ మంది విజయవాడ వాసులు స్విగ్గీ ద్వారా ఆహార పదార్థాలు డెలివరీల కోసం ఆసక్తి చూపుతున్నారని అందుకే సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు. స్విగ్గీ ద్వారా సౌత్ ఇండియాన్ వంటకాలతో పాటు విజయవాడ వాసులు ఎక్కువగా ఇష్టడనే బిర్యానీలు, ఇడ్లీ, దోస, వంటివాటిని ఆర్డర్ల ద్వారా అందిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో విజయవాడ వాసులకు మరిన్ని సేవలను విస్తరించేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు.

'ఆలయవేదం' గ్రంథావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేవాలయాలకు వెళ్లినపుడు వాటి నిర్మాణాలను, శిల్పాలను అధ్యయనం చేయడం అలవాటు చేసుకోవాలని భువనేశ్వరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ స్వామి సూచించారు. 34వ విజయవాడ పుస్తకమహోత్సవంలో ఆరో రోజు మంగళవారం కేతు విశ్వనాథరెడ్డి సాహిత్యవేదికపై నిర్వహించిన మొదటి సభలో కందుకూరి వేంకట సత్య బ్రహ్మాచార్య రచించిన ఆలయవేదం గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. కెబిఎన్ కళాశాల కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాసులు మొదటి ప్రతి స్వీకరించారు. ఇదే వేదికపై శైవాగమానికి చెందిన శివధర్మశాస్త్రం తెలుగు అనువాదాన్ని శ్రీశైల దేవస్థానం ఆస్థాన దైవజ్ఞులు బుట్టే వీరభద్ర సిద్ధాంతి ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని డాక్టర్ అంబడిపూడి నాగభూషణం తెలుగులోకి అనువదించి సంపాదకత్వం వహించారు. డాక్టర్ కప్పగంతు రామకష్ణ సభను నిర్వహించారు. ఏ.గోవర్ధన శాస్త్రి, భవిరి రవి ధన్యనుకరణ నిపుణులు సభలో పాల్గొన్నారు.

రసాస్వాదనే మానవ జీవిత విశిష్టత

మన చుట్టూ ఉన్న ప్రకతిలోనూ, కళలలోనూ ఉన్న సౌందర్యాన్ని ఆస్వాదించడం ద్వారానే మానవ జీవిత విశిష్టతను అర్థం చేసుకోగలమని చిత్రకారుడు, రచయిత, కళావిమర్శకుడు సంజీవ్ దేవ్ జీవించి నిరూపించారని విశ్రాంత ఐఎఎస్ అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ అన్నారు. 34వ విజయవాడ పుస్తకమహోత్సవంలో ఆరోరోజు మంగళవారం కేతు విశ్వనాథరెడ్డి సాహిత్య వేదికపై రెండో సభగా కీ.శే.సంజీవదేవ్, ఆవంత్స సోమసుందర్‌ల శతజయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ హిమాలయాల సౌందర్యంతో గాఢంగా అనుభూతి చెంది, సౌందర్యాస్వాదనను ఆత్మాన్వేషణగా మార్చుకున్న వ్యక్తి



సంజీవ్ దేవ్ అని చెప్పారు.

తెలుగు వచన కవిత్వానికి సోమసుందర్ సేవలు మరువలేనివి

జీవితాంతం తెలుగులో కవిత్వాన్ని రచించి, ప్రచురించి, ప్రచారం చేసిన కవి ఆవంత్స సోమసుందర్ అని సభాధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ వివరించారు. అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులుగా ఆయన తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆవంత్స సోమసుందర్ కవిత్వ శక్తిని తెలుసుకోవాలంటే ఆయన వజ్రాయుధం కవిత్వ సంకలాన్ని చదవాలని జోస్యుల కృష్ణబాబు చెప్పారు. తెలంగాణా సాయుధ పోరాటానికి ఎంతో ఊపు తెచ్చిన ఆ కావ్యాన్ని అప్పటి ప్రభుత్వం నిషేధించడం ఆయన కవిత్వం ప్రజలలో కలిగించిన ఉత్తేజానికి తార్కాణమన్నారు. మ్యాక్సీం గోర్కీ అమ్మ నవలను తెలుగులోకి అనువదించారని చెప్పారు.

జానపదగేయ రచనలో కొసరాజుకు సాటిలేదు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పల్లె ప్రజలలోని అమాయకత్వాన్నీ, చైతన్యాన్నీ తన గేయాలలో వాళ్ల భాషలోనే ప్రతిఫలించిన ఘనత కొసరాజు రాఘవయ్య చౌదరికే దక్కుతుందని సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్ అన్నారు. 34వ విజయవాడ పుస్తకమహోత్సవంలో ఆరోరోజు మంగళవారం కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్య వేదికపై నిర్వహించిన చివరి సభలో మద్దుకూరి విజయ చంద్రహాస్ రచించిన 'కొసరాజు సినీసాహిత్య వ్యాసావళి' పుస్తకాన్ని ఆయన తండ్రి మద్దుకూరి విజయకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ తన పాటలలో శోకం, హాస్యం మిళాయించడం, సంభాషణాత్మక పాటలు కొసరాజు ప్రత్యేకత అని ఆయన వివరించారు. సినీసాహిత్య స్వర్ణయుగానికి కారణమైన గేయరచయితల్లో కొసరాజు ప్రముఖులన్నారు. కొసరాజు గేయాల విశిష్టతను, చారిత్రక నేపథ్యాన్నీ వివరించడంలో పుస్తక రచయిత చేసిన కషి ప్రశంసనీయమన్నారు. హాస్యపాత్రలకు పాటలు రాయడం వల్ల కొసరాజుకు దక్కాల్సినంత సాహిత్య గౌరవం దక్కలేదని అభిప్రాయపడ్డారు. సభాధ్యక్షత వహించిన ముత్తేవి రవీంద్రనాథ్ మాట్లాడుతూ కల్మషం లేని సామాజికచైతన్యాన్ని, చక్కని చిక్కని తెలుగుపదాలను తన పాటలతో అజరామరం చేసిన ఘనత కొసరాజు అన్నారు.



పుస్తకావిష్కరణలో శివశంకర్, తదితరులు

సీనియర్ వైద్యులతో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

సెంటిని హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ మొవ్వ పద్మ వెల్లడి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : పదిమందికి పైగా సూపర్ స్పెషాలిటీ వైద్యుల పర్యవేక్షణలో సెంటినీ సిటీ హాస్పటల్ వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని సెంటినీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండీ డాక్టర్ మొవ్వ పద్మ తెలిపారు. 12 సంవత్సరాల క్రితం సెంటిని హాస్పిటల్‌ను ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందామని తెలిపారు. సూర్యారావుపేటలోని కాళేశ్వరరావు రోడ్డులో సెంటినీ సిటీ హాస్పటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో విజయవాడ నగరంలో మొట్టమొదటి సారిగా స్టార్ క్లాస్ డీలక్స్ రూమ్స్‌తో 24గంటలు పేషంట్లకు నాణ్యతాప్రమాణాలతో కూడిన వైద్యం అందిస్తామన్నారు. క్రిటికల్ కేర్ సర్వీసులు, పల్మనాలజీ, కార్డియాలజీ, మెడికల్ గ్యాస్ట్రో, సర్జికల్ గ్యాస్ట్రో, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, జనరల్ మరియు లేపరోస్కోపీ సర్జరీ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వైద్య బృందం

మూడు ల్యామినర్ థియేటర్‌లలో అత్యాధునిక క్యాతల్యాబ్, 1.5 టెస్లా ఎమ్మారై వంటి అత్యాధునిక సౌకర్యాలన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం ప్రత్యేకతని డాక్టర్ మొవ్వ పద్మ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 గురు పల్మోనాలజీ & క్రిటికల్ కేర్ వైద్యుల అతిపెద్ద బృందం సహాయంతో ఎంతటి క్లిష్టమైన, రోగులకు చికిత్స చేయగలదని తెలిపారు. హాస్పటల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ మొవ్వ ఆనంద్, డైరెక్టర్ మొవ్వ విష్ణు, హాస్పటల్ సీఈవో సి.ఎల్.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5న జాబ్‌మేళా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ (APSSDC) ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించాలనే దిశగా రాష్ట్ర పభ్రుత్వం ఆధ్వర్యంలో – గవర్నమెంట్ పాలిటెక్నిక్ కలశాల, విజయవాడ, ఎన్.టి.ర్ జిల్లాలో ఈనెల 5న ఉదయం 9 గంటల నుండి మినీ జాబ్ మేళా/ జియో ప్లేసెమెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఈ అవకాశాన్ని ఐటిఐ, డిప్లొమా, టెక్నికల్/నాన్–టెక్నికల్ అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని skilluniverse. apssdc.inలో రిజిస్ట్రేష్టన్ చేసుకోవాలని తెలిపారు. మేళా/జియో ప్లేసెమెంట్ డ్రైవ్‌కి వచ్చిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు వివరించారు. మరిన్ని వివరాలకు 6301990597, 9391254464 నందు సంప్రదించగలరు.

4 నుండి 'రోజ్' ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ – ఆంధ్ర నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ సంయుక్తంగా నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ఈ నెల 4వ తేదీ నుండి రోజ్ ఎగ్జిబిషన్, అగ్రి హార్టికల్చరల్ షో నిర్వహించనున్నట్లు రోజ్ సొసైటీ అధ్యక్షులు జిఎస్ఆర్.మోహన్‌రావు, సెక్రటరీ పద్మప్రియ తెలిపారు. పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలల మంగళవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ నగర వాసులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గులాబి పూల పుష్ప ప్రదర్శన ప్రారంభం కానుందని తెలిపారు. ఇందులో వివిధ రకాలైన పూల మొక్కలు, కుండీలు, కనువిందు చేసే బోన్సాయ్ మొక్కలు, బంతిపూల మొక్కలు, చామంతి మొక్కలతో పాటు ఎన్నో రకాలైన పూల మొక్కలుంటాయని తెలిపారు. ఇంటిలో పెంచుకునే మొక్కల ప్రియులకు మట్టి, ఆర్గానిక్ ఎరువులు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ఈ నెల 4 నుండి 8వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. గులాబీ పూల ప్రదర్శనలో భాగంగా మహిళలకు, విద్యార్థినులకు ప్రతిరోజూ వివిధ రకాలైన పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. రోజ్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ప్రతి ఒక్కరికి ఆంధ్ర నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ వారిచే బహుమతి పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్రతిరోజూ జరిగే తొమ్మిది లక్కీ డ్రాలలో ప్రత్యేక బహుమతులు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 8న ఇండస్ ఇండ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో సందర్శకులకు ప్రత్యేక బహుమతులు కూడా ఉంటాయని తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే ప్రదర్శనలో సుమారు రూ.5 లక్షల విలువైన బహుమతులు సందర్శకులకు



సమావేశంలో బ్రోచర్ చూపిస్తున్న నిర్వాహకులు

ఇవ్వనున్నట్లు తెలిపారు. ఫ్లవర్ రంగోళి, బెస్ట్ ఫర్ వేస్ట్, వెజిటబుల్ కార్వింగ్, ఎకో ఫ్రెండ్లీ డ్రస్, ఫ్యాషన్ షో, క్విజ్, ఫ్లవర్ అరేంజ్‌మెంట్, ఫెయిర్‌లెస్ కుకింగ్, డ్రాయింగ్, వంటి అంశాలలో పోటీలు ఉంటాయని తెలిపారు. వీటికి సంబంధించిన వివరాలకు 9948 668687 ఫోన్ నెంబరు ద్వారా సంప్రదించొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సీతామహాలక్ష్మి రత్నలక్ష్మి, ఛాయ, ఉష, నళిని, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.